# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది

**నిందితుడిపై కఠిన చర్యలు తీయనుకోవాలని డిమాండ్ చేస్తూ, సెక్యులర్ ప్రజాస్వామ్య రక్షణ కోసం బివిస్పీ పిలుపు**

**జెరిపోతుల మల్లయ్య. బివిస్పీ జిల్లా ఇంచార్జ్**

**మడిపడిగ చంద్రశేఖర్.బివిస్పీ జిల్లా అధ్యక్షులు**



**సామాన్యుడి అస్త్రం జనగామ :** బహుజన సమాజ్ పార్టీ జనగామ జిల్లా ఈసి మెంబెర్ తాంద్ర లావణ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా బివిస్పీ జిల్లా ఇంచార్జ్ జెరిపోతుల మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై న్యాయవాది రాకేశ్ కిశోర్ దాడి చేయడాన్ని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని,ఈ దాడిని న్యాయవ్యవస్థపై,రాజ్యాంగంపై జరిగిన దాడిగా, న్యాయస్థానం పవిత్రతను,గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నమే ఈ దాడి అన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు మడిపడిగ చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై కఠినమైన చర్యలు తీసుకోని, ఉరిశిక్ష విధించాలని బీఎస్పీ డిమాండ్ చేస్తోందని అన్నారు.భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) రక్షకులని, వారిపై జరిగిన దాడిని యావత్ దేశం ఖండించాలని ఆయన పేర్కొన్నారు.దాడి చేసిన న్యాయవాది 'సనాతన్ కా అప్‌మాన్ నహీ సహేంగే' (సనాతన ధర్మాన్ని అవమానించడాన్ని సహించబోము) అని నినాదాలు చేయడంపై బీఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేసింది.మత భావాలను రాజకీయం చేస్తూ, హింసకు ప్రేరేపించడం సనాతన ధర్మానికే కళంకం ఇటువంటి దుర్మార్గపు చర్యలను తీవ్రంగా నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు. లౌకిక, సమతా, సౌభ్రాతృత్వ విలువలతో కూడిన భారత ప్రజాస్వామ్యాన్ని కూల్చివేయాలని చూస్తున్న మతోన్మాద శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారిని సమాజం నుంచి పూర్తిగా తరిమి కొట్టేందుకు బహుజన సమాజ్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ దాడిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని, రాజ్యాంగం కల్పించిన లౌకిక విలువలను కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బివిస్పీ నాయకులు చిలుముల అర్జున్, తాంద్ర సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల రిబ్బన్లు, జెండాలతో ఎమ్మార్పీఎస్ నిరసన ప్రదర్శన



**సామాన్యుడి అస్త్రం జనగామ :** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయవ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడిగా, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై చేస్తున్న దాడిగా భావిస్తున్నాం దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలి, వారి బార్ కౌన్సిల్ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు పరచి మరలా ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి రాజ్యాంగం పట్ల లోతైన అవగాహన కల్గి సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపంగా నిలిచి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించి రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టుతున్న న్యాయ కోవిదుడు జస్టిస్ బిఆర్ గవాయి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ వివరణ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నల్ల రిబ్బన్లు ధరించి నల్లజెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ నిరసన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుర్రం నవీన్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపంగా, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించి రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టుతున్న న్యాయ కోవిదుడు జస్టిస్ బిఆర్ గవాయి స్ఫూర్తిదాయకుడిగా నిలిచాడానీ, అలాంటి వ్యక్తి మీద దాడికి దిగడం ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని మండిపడ్డారు. ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడిగా, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై చేస్తున్న దాడిగానే భావిస్తున్నామని అన్నారు. విధుల్లో ఉండగానే పేపర్ రోల్ విసిరే బూటుతో దాడి చేసే ప్రయత్నం చేసిన లాయర్ రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు వారి బార్ కౌన్సిల్ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు పరచి తమ కుల, మత ఆధిపత్య ధోరణులు మారేలా మరలా ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు సనాతన ధర్మం పేరుతో మత ద్వేషాన్ని నింపుకొని వీధుల్లో ఉండగా దాడి చేసిన ఇలాంటి ఘటనలు నా దృష్టిని మళ్లించలేవు, నా పనితీరును ప్రభావితం చేయలేవని స్పష్టంగా ప్రకటించి విచారణ కొనసాగించి తనపై కేసును కూడా ఉపసంహరించుకునీ స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చిన గొప్ప వ్యక్తి జస్టిస్ గవాయి గారని కొనియాడారు ప్రజలు న్యాయవ్యవస్థను నమ్మి, పాలనాపరమైన లోపాలను సవరించి ప్రజలకు న్యాయం చేసే సర్వోన్నతమైన శాసన వ్యవస్థగా 'న్యాయ స్థానాలను' కొలుస్తారని అలాంటి సుప్రీంకోర్టులో దాడి చేసి పశ్చాత్తాపమే లేకుండా ప్రవర్తించి లాయర్ రాకేష్ కిషోర్ ఈదేశ ప్రజల్ని గాయపరచాడని అన్నారు. ప్రభుత్వం స్పందించి స్వతంత్రమైన న్యాయవ్యవస్థను కాపాడాలని ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షులు గాదె శ్రీధర్ మాదిగ, జిల్లా నాయకులు నలిమెల నాగరాజు మాదిగ, చాడ ఏలీయా మాదిగ, మంద శ్రీనివాస్ మాదిగ, యాకస్వామి మాదిగ, బాల స్వామి మాదిగ, ఇస్రం శీను, చేపూరి రాజశేఖర్, గుర్రం శ్యామ్ శాగ వంశీ గుర్రం శీను, గుర్రం శ్యామ్, గ్యార సన్నీ, గుర్రం చంటి, గాదె విక్కి తదితరులు పాల్గొన్నారు

# పాలస్తీనా ప్రజల పై ఇజ్రాయిల్ మారణహోమాన్ని తీవ్రంగా వ్యతిరేకించండి

**– ఐ కృష్ణ. ఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**




**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలపై కొనసాగిస్తున్న మారణ హోమాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, పాలస్తీనా ప్రజా పోరాటానికి సి పి ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ. మద్దతు తెలుపుతూ తెలియజేస్తూ అక్టోబర్ 5 నుండి 9 వరకు నిరసన ప్రదర్శనలు నిర్వహించాలనే పిలుపులో భాగంగా ఈ రోజు అక్టోబర్.07. 2025న గోదావరిఖని లో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. ఆధ్వర్యంలో పాలస్తీనా ప్రజలకు మద్దతుగా సంఘీభావ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ. గత రెండు సంవత్సరాల నుండి ఇజ్రాయిల్ అమెరికా అండతో పాలస్తీనా జాతి ప్రజలను నిర్మూలించే కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. గాజాపై దుర్మార్గపు దాడి కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. ప్రపంచ శాంతి వల్లించే అమెరికా తమ స్వార్థం కోసం ఇజ్రాయిల్ దేశాన్ని 1948 తర్వాత సృష్టించి, పాలస్తీనా ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన తెలిపారు.భారత ప్రభుత్వం పాలస్తీనా ప్రజలకు మద్దతు తెలిపాలని, ప్రజాస్వామ్య రక్షణకు కృషి చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. ఇజ్రా యిల్ అధర్మ దాడిలో 60వేల మంది పాలస్తీనా ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ప్రజలు జీవించే హక్కును హరించే హక్కు అమెరికాకు ఎవడిచ్చాడని ఆయన ప్రశ్నించారు. ప్రపంచంలో ఆదర్శమైన ప్రజాస్వామ్య దేశమంటూ గొంతు చించుకునే అమెరికా నేడు పేద, అభివృద్ధి చెందుతున్న దేశాల అంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకొని, తన మార్కెట్ ఆదిపత్యం కోసం దాడుల్ని కొనసాగిస్తుందని తెలిపారు. పాలస్తీనా ప్రజల ప్రతిఘటన పోరాటం జయప్రదం కావాలని, వారి పోరాటానికి సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్,నాయకులు చిలుక శంకర్, ఐ రాజేశం, ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు డి రాజేశం, గుండు రాజయ్య ,పెరుక వెంకటస్వామి,దుర్గం పోచయ్య, కారంగుల నారాయణ, కే మల్లేశం, ఆవునూరి రాజు, సల్లూరి నారాయణ, పోడేపల్లి సంతోష్ , ప్రేమ్ కుమార్, లింగయ్య, ఎం వెంకటస్వామి.దితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ రంగారావు ను అభినందించిన మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి...



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** మండపేట మున్సిపాలిటీ కి స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛ మున్సిపాలిటీ విభాగాల్లో అవార్డులు రావడం పట్ల మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి హర్షం వ్యక్తం చేశారు.తన హయాంలో మున్సిపాలిటీ కి రెండు విభాగాల్లో అవార్డ్ రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.అందుకు కృషి చేసిన కమిషనర్ రంగారావు,శానిటరి ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు,పారిశుద్ధ్య కార్మికులు,సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది ని ఆమె అభినందించారు. భవిష్యత్తు లో మున్సిపాలిటీ కి మరిన్ని అవార్డులు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.

## కొలుముల స్వర్ణలత దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా చిన్న కూతురు దాత్రి పుట్టినరోజు సందర్బంగా సేవ కార్యక్రమాలు



**సామాన్యుడి అస్త్రం పెద్దపల్లి :** కొలుముల స్వర్ణలత దామోదర్ యాదవ్ దంపతుల చిన్న కూతురు ధాత్రి పుట్టినరోజు సందర్భంగా, ధర్మారం హనుమాన్ ఆలయంలో అర్చన చేయించి, కేక్ కట్ చేయడం జరిగింది, అలాగే చామనపల్లి గ్రామంలో అనంతల శీను కు ఆరోగ్యం బాగాలేనందున మెడిసిన్ ఖర్చు కోసం తాత్కాలికంగా 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో, వేల్పుల నాగరాజు,జంగా మహేందర్,కొమ్మ లచ్చయ్య,దాడి గోపాల్,ఆవుల చందు, పనస సాగర్,ఆర్ తిరుపతి, శంకర్,అర్జీ, శ్రీను, కుమార్, వినోద్, తదితరులు పాల్గొన్నారు

## ఫైవి ఇంక్లైన్ యూత్ ఆద్వర్యం లో కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గోదావరిఖని మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్ జన్మదిన వేడుకలు ను గోదావరిఖని ఫైవి ఇంక్లైన్ 33 డివిజన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు జన్మదిన సందర్భంగా 33 డివిజన్ లో ఏర్పాటు చేసిన వేడుకల్లో కేక్ కట్ చేసి శాలువ తో సత్కరించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు దినేష్,శ్రీకాంత్, వినోద్, సతీష్ ,వెంకటేష్,వినోద్,సాగర్,తదితరులు పాల్గొన్నారు

## మంత్రి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పొన్నం ప్రభాకర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి



**సామాన్యుడి అస్త్రం పెద్దపల్లి:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి జంగ మహేందర్ యాదవ్ పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు వేల్పుల నాగరాజు మాట్లాడుతూ నిన్న జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రెస్ మీట్ లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వాక్యాలు చేసిన పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలి అనిజాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి జంగ మహేందర్ యాదవ్,పెద్దపల్లి బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వేల్పుల నాగరాజు అన్నారు ఒక దళిత మంత్రిపై ఒక బీసీ మంత్రి ఆరోపణలు చేయడం సరికాదు అని ఆయన అన్నారు బీసీ లకు దళితులకు వైర్యం పెంచే విధంగా ఉన్నందున వెంటనే ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి లేదంటే రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు మీకు తగినటువంటి బుద్ధి చెప్తారు అని ఆయన అన్నారు ఒక సామాన్య కార్యకర్త నుండి ఈరోజు మంత్రి గా రాజకీయాల్లో కొనసాగుతున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి ప్రజల ఆశీస్సులు ల తో పాటు రాష్ట్ర ప్రజల ఆశీస్సులు వున్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు జంగా మహేందర్, వేల్పుల నాగరాజు, ధర్మారం మండల నాయకులు మెండే మహేందర్ కొమ్మలచ్చయ్యఆవుల మహేష్ అనవేణి అశోక్, వెయ్యాకండ్లు లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

